05-06-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 248 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ఎర్రగడ్డ మానసిక హాస్పిటల్‌లో ఫుడ్ పాయిజన్

- ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం 90మంది అస్వస్థత
- ఆసుపత్రిలో రోగులకు అస్వస్థత.. హరీష్ రావు మండిపాటు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 4 :**

ఫుడ్ పాయిజన్ కావడంతో ఓ మానసిక రోగి మృతిచెందిన సంఘటన ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో మంగళవారం చోటు చేసుకుంది. మరోముగ్గురు సతీష్ (33), కరుణ్ రెడ్డి (35), ఎల్లయ్య (43) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో ఉన్న రోగులు 90మందికి భోజనం చేసిన తర్వాత వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అందులో చికిత్స పొందుతూ కరుణ్ అనే మానసిక రోగి మృతిచెందగా, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, డిఎంహెచ్ఓ వెంకటి ఆస్పత్రిలో చికి త్స పొందుతు వారిని పరామర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మానసిక రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎంఓ ఫిర్యా దు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన మానసిక రోగి గుండెపోటు (కార్డియాక్ అరెస్)తో చనిపోయారని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిన 35 మంది మానసిక రోగులు చికిత్స అందించామని, వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.

**ఆసుపత్రిలో రోగులకు అస్వస్థత.. హరీష్ రావు మండిపాటు**

వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేసారు. హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేత కావడం లేదు. ఎర్రగడ్డలో మానసిక రోగులకు అన్నం పెట్టడానికి చేత కావడం లేదు. 90 మంది అస్వస్థతకు గురైతే సీఎం ఇప్పటివరకు స్పందించలేదు. వేములవాడలో కోడెల మృత్యువాత పడుతుంటే మీకు సోయి లేదా అని నిలదీసారు. ఇప్పటివరకు గడ్డి లేక 27 కోడెలు చనిపోతే ప్రభుత్వం ఎం చేస్తున్నట్టు. మీకు చేత కాకపోతే మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను మేము కాపాడుతాం. ఎంత సేపు మాపై కక్ష కట్టి ఏ కేసుల్లో ఇరికించాలి, ఏ కమిషన్ వెయ్యాలి అన్న ఆలోచనలే కానీ అసలు సమస్యలు పట్టించుకోరా. రేపటి క్యాబినెట్ మీటింగ్ లో రైతు బంధు డబ్బులను విడుదల చేయాలని అన్నారు.



## 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం

**2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రారంభం కానుంది. ఈసారి కుల గణన కూడా చేయనున్నారు. 2026 అక్టోబర్ నుంచి మొదటి దశ ప్రారంభమవుతుంది. 16 ఏళ్ల తర్వాత మళ్లీ జనాభా లెక్కింపు జరగనుంది.**

దేశ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న జనాభా లెక్కింపు ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం చివరకు శ్రీకారం చుట్టే ప్రయత్నాల్లో ఉంది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రారంభం కానుందని కేంద్ర అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ సారి కేవలం జనాభా లెక్కింపుతోనే కాకుండా, కుల గణన కూడా చేయనున్నారు

...మిగతాది 2 లో

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం
# మా బాధ్యత

- రేపు క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం
- ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

*గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి.. అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.*



**జయభేరి, హైదరాబాద్ :**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు

...మిగతాది 2 లో



## తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందన

**బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఈ ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు ప్రధాని మోదీ. దీంతోపాటు మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.**

బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థ్యం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

**రూ. 10 లక్షల పరిహారం..**

అంత భారీగా జనాలు రావడం వల్ల సరైన ఏర్పాట్లు చేయడానికి సమయం సరిపోలేదని సీఎం సిద్ధరామయ్య వివరించారు. ఇదే సమయంలో సీఎం మెజిస్ట్రేట్ స్థాయి విచారణకు ఆదేశించారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, గాయపడినవారికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ప్రభుత్వం బాధితులకు పూర్తిగా సపోర్ట్ చేస్తుందని సీఎం హామీ ఇచ్చారు.


# అమెరికా వర్సెస్ చైనా
## మిక్కీ, మౌస్ లలో నేతల వ్యవహారం

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 4:**



చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో-పసిఫిక్ ఒప్పందాలు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపోయింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు. చైనా-ఇండియా విభేదాలు, ఏకీకృత బ్యాంకు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రయత్నాన్ని అసాధ్యం చేశాయి. డాలర్ ఇప్పటికీ 58% గ్లోబల్ రిజర్వ్‌లలో ఆధిపత్యం చెలాయిస్తోంది. చైనా దక్షిణ చైనా సముద్రంలో 2016లో PCA తీర్పును తిరస్కరించడం ద్వారా అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని విమర్శలు ఎదుర్కొంది. ఈ తీర్పు చైనా చర్యలను నియంత్రించలేకపోయింది, ఇది చైనా యొక్క 'సినోసెంట్రిక్' లక్ష్యాలను కొనసాగించేలా చేసింది. ఈ వైఫల్యం చైనా అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను సూచిస్తుంది. చైనా యొక్క భౌగోళిక రాజకీయ లక్ష్యాలు అమెరికాతో పోటీ, బ్రిక్స్ కరెన్సీ, చట్టపరమైన సవాళ్లు పాక్షిక విజయాలు, పాక్షిక వైఫల్యాలతో

...మిగతాది 2 లో



## నన్ను జైల్లో పెట్టారని..
### జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా!

- ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని..
- ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి
- మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి'
- ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు

**జయభేరి, అమరావతి, జూన్ 4 :**

ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా?

...మిగతాది 2 లో



## విగ్రహ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

**జయభేరి, హైదరాబాద్:**

గాన గాంధర్వుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ద మ్యూజిక్ కల్చరల్ అసోసియేషన్ పేర్కొంది. ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి అచ్యుత రామరాజు, కృష్ణమూర్తిలు మాట్లాడారు. 50 సంవత్సరాల పాటు సుమారు 45 వేల పాటలతో తెలుగుజాతి కీర్తిని యావత్ ప్రపంచానికి చాటిన గానగంధర్వుడు ఎస్పి బాలసుబ్రమణ్యం అంటూ కొనియాడారు. తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసిన బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని లో ఏర్పాటు చేయాలని తాము విన్నవించగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అప్రమత్తతే శ్రీ రామరక్ష

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సమస్యల పరిష్కారం మా బాధ్యత

నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.
గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వర్సెస్ చైనా

త్రిశంకు స్వర్గంలా నిలిచిపోయాయి.
తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పరిగణిస్తుంది. అయితే తైవాన్ తనను స్వతంత్ర దేశంగా చూస్తోంది. ఈ అంశం దశాబ్దాలుగా చైనా-తైవాన్ మధ్య, అలాగే చైనా-అమెరికా మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. పీట్ హెగ్సెత్ తన ప్రసంగంలో చైనా తైవాన్ చుట్టూ సముద్ర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవలి సంవత్సరాల్లో, చైనా తైవాన్ సమీపంలో సైనిక విన్యాసాలు, యుద్ధ విమానాల రాకపోకలను పెంచింది. ఇది ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలను పెంచింది. ఉదాహరణకు, 2024లో చైనా తైవాన్ సమీపంలో రికార్డు స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ దేశాల జోక్యం అనవసరమని స్పష్టం చేశారు. ఈ స్పందన చైనా "ఒకే చైనా" విధానాన్ని గట్టిగా నొక్కి చెబుతుంది, ఇది తైవాన్‌ను తమ భూభాగంగా చూసే వైఖరిని ప్రతిబింబిస్తుంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు కేవలం తైవాన్‌కే పరిమితం కాదు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష చర్యలు, ద్వీపాల నిర్మాణం, సైనికీకరణ వంటివి ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా వంటి దేశాలతో వివాదాలకు దారితీశాయి. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ భౌగోళిక వివాదాలను ప్రస్తావిస్తూ, చైనా ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైనా యొక్క "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్" (BRI) ద్వారా ఆర్థిక, వాణిజ్య ఒత్తిళ్లను కూడా ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, హెగ్సెత్ పనామా కాలువపై చైనా ఆధిపత్య ప్రయత్నాలను ప్రస్తావించారు. చైనా లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి పనామా కాలువను ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చైనా యొక్క ఆర్థిక, సైనిక విస్తరణ వైఖరిని ఎదుర్కోవడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను సూచిస్తాయి.చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేస్తోంది. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ ప్రాంతంలోని మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారతదేశం వంటి దేశాలతో సహకారాన్ని పెంచడం, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా నాయకత్వంలో ఏర్పడిన సహకారం మరింత బలపడుతోంది. ఈ కూటమి చైనా యొక్క ఆధిపత్య ధోరణులను అడ్డుకోవడానికి కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక శిక్షణను కొనసాగిస్తోంది, ఇది చైనాకు కోపం తెప్పిస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక సంబంధాలను నిలిపివేయాలని హెచ్చరించారు. "నిప్పుతో ఆడుకోవద్దు" అనే వ్యాఖ్య చైనా యొక్క గట్టి వైఖరిని, ఈ అంశంలో ఎట్టి రాజీ లేని స్థితిని సూచిస్తుంది. ఈ ఉద్రిక్తతలు భవిష్యత్తులో సైనిక ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా-చైనా మధ్య ఈ ఉద్రిక్తతలు కేవలం రాజకీయ, సైనిక సమస్యలకే పరిమితం కాక, ఆర్థిక, వాణిజ్య రంగాలపై కూడా ప్రభావం చూపవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య ఆంక్షలు ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో, అమెరికా యొక్క సైనిక బలోపేతం, మిత్ర దేశాలతో సహకారం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కీలకం.

## దేశవ్యాప్తంగా జనగణన

అనే అంశం కీలకంగా మారింది. ఈసారి జనగణనలో కులాల వివరాలు, ఉపకులాల సమాచారం కూడా సేకరించనున్నట్టు తెలుస్తోంది. దేశంలోని సామాజిక నిర్మాణాన్ని మరింత సమగ్రంగా అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రముఖ రాష్ట్రాలు కుల గణనపై దృష్టి పెట్టిన నేపథ్యంలో, కేంద్రం ఈ అంశాన్ని దేశవ్యాప్తంగా తీసుకురావాలని భావిస్తోంది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో ఈ ప్రక్రియను ముందుగానే ప్రారంభించనున్నారు. 2026 అక్టోబర్ నుంచి మొదటి దశ ప్రారంభమవుతుందని సమాచారం. వీటిలోని ప్రత్యేక భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుగా లెక్కింపు మొదలుపెట్టనున్నారు. ఇది రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో ఇంటింటికీ వెళ్లి మౌలిక సమాచారాన్ని నమోదు చేస్తారు. రెండవ దశలో ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల విద్యా స్థాయి, వృత్తులు, కులం, ఉపకులం, ఇతర సామాజిక అంశాలు సేకరిస్తారు. ఈ లెక్కింపు 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జరుగుతుంది. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కింపు జరుగుతుంది. చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. అయితే, 2021లో నిర్వహించాల్సిన లెక్కింపు కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పటి నుంచి ఈ ప్రక్రియపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనేక సందేహాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు కేంద్రం అధికారికంగా తేదీ ఖరారు చేయడం విశేషం.

## నీట్‌పీజీ ఆగస్టు 3న నిర్వహిస్తాం

### సుప్రీంకోర్టు అనుమతి కోరిన ఎన్బీఈ

✍ జయభేరి, న్యూ ఢిల్లీ :

దేశవ్యాప్తంగా ఒకే షిఫ్టులో నీట్‌పీజీ 2025ను నిర్వహించాలన్న సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో జూన్ 15న నిర్వహించదలచిన ఈ పరీక్షను వాయిదా వేయాలని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ (ఎన్బీఈ) నిర్ణయించింది. ఒకే షిఫ్టులో సుమారు 2.43 లక్షల మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలంటే కేంద్రాల సంఖ్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాలనూ భారీగా పెంచాల్సి ఉంటుందని ఎన్బీఈ పేర్కొంది. ఇందుకుగాను మరింత సమయం కావాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. పరీక్ష నిర్వహణకు సాంకేతిక భాగస్వామిగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (టీసీఎస్) ఆగస్టు 3వ తేదీని సూచించిందని, ఎన్బీఈ వివరించింది. రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒకే షిఫ్టులో పరీక్ష నిర్వహించలగమని సుప్రీంకోర్టుకు విన్నవించింది.

# అప్రమత్తతే శ్రీరామరక్ష

**దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసులు కనిపిస్తున్నాయి. దేశంలో 2910 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖాధికారులు వెల్లడించారు.దేశంలో అత్యధిక యాక్టివ్ కేసులు కేరళ (1,147), ఆ తరువాత స్థానాల్లో మహారాష్ట్ర, ఢిల్లీ ఉన్నట్లు తెలిపారు.**



మహారాష్ట్ర ప్రజారోగ్య శాఖ ప్రకారం, రాష్ట్రంలో ప్రస్తుతం 425 యాక్టివ్ కరోనా కేసులు ఉండగా, మే 19 నుంచి కరోనా కారణంగా 9 మంది చనిపోయారు. కరోనాతో గతంలో లక్షల సంఖ్యలో ప్రజలు మరణించారు. కరోనా ముప్పు నుంచి తప్పించుకోవడానికి దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు టీకా తీసుకున్నారు.గతంలో అంటే, 2022 వరకు మనం తీసుకున్న టీకాలు ఇప్పుడు వ్యాపిస్తున్న కరోనా కొత్త వేరియంట్ పై ప్రభావవంతంగా పనిచేస్తాయా?కొత్త వేరియంట్ కారణంగా కరోనా మళ్లీ విజృంభించే అవకాశం ఉందాప్రస్తుతం సింగపూర్, హాంకాంగ్‌లలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. వీటిలో చాలా వరకు కరోనా జేఎన్.1 వేరియంట్ కేసులని పరీక్షల్లో తేలినట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. జేఎన్.1 వేరియంట్ కొత్తది కాదు. ఇది గతంలో వ్యాపించిన ఒమిక్రాన్‌కు సబ్ వేరియంట్.జేఎన్.1 వేరియంట్ గురించి తెలుసుకోవడానికి ప్రొఫెసర్ సంజయ్ రాయ్‌ని చందన్ జజ్వాడే కలిసి మాట్లాడారు. సంజయ్‌రాయ్ కోవాగ్జిన్ వ్యాక్సిన్ తయారీ మూడు దశల్లో పాల్గొన్న ప్రధాన పరిశోధకుడు. ఆయన దిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.''జేఎన్.1 వేరియంట్‌ను గుర్తించి ఏడాది గడిచింది. ఇది కొత్త వైరస్ కాదు. ఇది తీవ్రమవుతుందా? లేదా? అనే విషయంపై మా దగ్గర పూర్తి సమాచారం ఉంది. జేఎన్.1 వేరియంట్ గురించి భయపడాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు చూసిన దాని ప్రకారం ఇది మామూలు జలుబు తరహాలో తేలికపాటిది.

> **కొత్త వేరియంట్ కారణంగా కరోనా మళ్లీ విజృంభించే అవకాశం ఉందాప్రస్తుతం సింగపూర్, హాంకాంగ్‌లలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. వీటిలో చాలా వరకు కరోనా జేఎన్.1 వేరియంట్ కేసులని పరీక్షల్లో తేలినట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది.**

అంతకంటే కంటే కూడా బలహీనమైనదిగా చెప్పొచ్చు'' అని సంజయ్ రాయ్ వివరించారు.ఈ కొత్త వేరియంట్ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయంపై మేం నిపుణులను సంప్రదించాం."ఒమిక్రాన్ కంటే జేఎన్.1 తేలికపాటిది. అయితే, ఈ వేరియంట్ త్వరగా వ్యాపిస్తుంది. ఒక వ్యక్తికి ఈ ఇన్‌ఫెక్షన్ సోకితే అతని నుంచి చాలా త్వరగా ఇతరులకు వ్యాపిస్తుంది. కానీ, భయపడాల్సిన అవసరం లేదు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఇప్పటికే ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి. కరోనా లక్షణాలు కనిపించిన వారు ఇతరులకు దూరంగా ఉండాలి'' అని బీబీసీతో నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అవినాష్‌గవాండే చెప్పారు. కరోనా సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌లో అవినాష్‌సభ్యుడు.రెండేళ్ల క్రితం కరోనా ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఆ సమయంలో కరోనా నుంచి రక్షణ కోసం ప్రజలకు కోవాగ్జిన్, కోవిషీల్డ్ అనే రెండు రకాల టీకాలు విస్తృతంగా ఇచ్చారు. కొంతమంది స్పుత్నిక్ టీకాను కూడా తీసుకున్నారు.మరి రెండేళ్ల కిందట తీసుకున్న టీకా, ప్రస్తుత వేరియంట్‌కూ పనిచేస్తుందా?రెండు డోసుల వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ తీసుకున్న వారికి కచ్చితంగా కొంత ప్రయోజనం ఉంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహారాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ అవినాష్ భోండ్వే అన్నారు.''టీకా వేయించుకున్నంత మాత్రానా కరోనా రాదు అని చెప్పలేం. కానీ, కరోనా సోకితే లక్షణాలు తేలికపాటివిగా ఉంటాయి.
టీకా రెండు డోసులతో పాటు బూస్టర్ డోస్ తీసుకున్న వ్యక్తుల్లో రోగనిరోధక శక్తి చాలా కాలం పాటు ఉంటుంది. కేవలం ఒకే డోసు, లేదా రెండు డోసుల టీకా తీసుకున్న వారిలో రోగనిరోధక శక్తి తగ్గవచ్చు. కరోనా టీకాలతో కచ్చితంగా ప్రయోజనం ఉంటుంది'' అని ఆయన వివరించారు.గతంలో ఇచ్చిన టీకాలు, ప్రస్తుత వేరియంట్‌పై పనిచేయవని డాక్టర్ అవినాష్ గవాండే భావిస్తున్నారు.'ఏటా కరోనా టీకాలు వేయించుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందుకోసం ప్రతి ఏడాది కొత్త టీకాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఇవే టీకాలు కొత్త వేరియంట్లపై పనిచేయవు.ఏడాది క్రితం ఇచ్చిన ఇన్‌ఫ్లూయెంజా టీకా, మరుసటి ఏడాదిఎలాగైతే పనికి రాదో కరోనా టీకాలు కూడా అంతే. కానీ, కొంతమందికి గతంలో తీసుకున్న టీకా ద్వారా కొంత రోగనిరోధక శక్తి ఉంటే అది ఈ వేరియంట్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి సహాయపడుతుంది" అని ఆయన వివరించారు.అయితే, పరిశోధనా ఖర్చు ఎక్కువగా ఉండటం కారణంగా కొత్త వ్యాక్సిన్‌ను రూపొందించడం సాధ్యం కాదని అవినాష్ భోండ్వే అంటున్నారు.''ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పూర్తిగా పరివర్తన చెందుతుంది. కాబట్టి దానికి ఏటా కొత్త టీకా విడుదల చేస్తారు.
కరోనాలో కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇన్‌ఫ్లూయెంజాలో ఇలా జరుగదు. అందుకే, కరోనాకు గతంలో ఇచ్చిన టీకాలు కొంత ప్రయోజనం చేకూరుస్తాయి'' అని ఆయన అంటున్నారు.అయితే, మరింత శక్తిమంతమైన కరోనా వేరియంట్ పుట్టుకొస్తే ఈ రోగనిరోధక శక్తి కొనసాగుతుందా లేదా అనే సందేహాలను ఆయన లేవనెత్తారు.ఈ కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కరోనా కొత్త వేవ్ వస్తుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది.ఈసారి కొత్త వేవ్ వచ్చే అవకాశం తక్కువగా ఉందని డాక్టర్ అవినాష్ గవాండే అభిప్రాయపడ్డారు. దీని వెనుక మూడు కారణాలు ఉన్నాయని ఆయన అన్నారు.''మొదటిది, మన దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలు టీకాలు తీసుకున్నారు. అందువల్ల, కనీసం కొంతమందికైనా కొత్త వేరియంట్‌తో పోరాడేందుకు కొంత రోగనిరోధక శక్తి ఉంటుంది.రెండోది, ఈ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ, దీని తీవ్రత తక్కువగా ఉంటుంది. కాబట్టి ఇది ఎక్కువ మందికి సోకినా త్వరగానే నయం అవుతుంది.మూడోది, ఒక వ్యక్తి ఈ వేరియంట్ బారిన పడినప్పటికీ, తీవ్రత తక్కువగా ఉన్నందున వారికి కరోనా వచ్చినట్లు కూడా తెలియకపోవచ్చు'' అని ఆయన వివరించారు.

# నన్ను జైల్లో పెట్టారని..



▶▶ మొదటిపేజీ తరువాయి

మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదు' అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి' ముఖ్యమంత్రి సూచించారు.ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు తెలిపారు.పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగుతోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చూపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు.ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడిపోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.
జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# కామ్రేడ్ రావి నారాయణరెడ్డి జయంతి




**✍ జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్, సిపిఐ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి హాజరై కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో రావి అగ్రభాగాన ఉండి పోరాటం నిర్వహించాడన్నారు. అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి ఎంపీగా పోటీ చేసి మొదటి ప్రధానమంత్రి నెహ్రూకు మించిన ఓట్లు సాధించి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాడని అన్నారు. రావి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, నేటి యువత రావి నారాయణ రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు యాసాని పాండురంగారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు, పట్టణ సహాయ కార్యదర్శి జూలూరి జ్యోతిబస్, నాయకులు ఏషామోని మల్లేష్, పిరాటి అంజయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టెపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, కాటం కేశవులు, మునుగోడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## బీసీసీఐకి కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా

**✍ జయభేరి, ముంబై జూన్ 4:**

త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఆయన ఎవరో కాదు.. బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నాయకత్వ మార్పుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా పేరు తెరపైకి వచ్చింది. అనుభవజ్ఞుడైన రాజకీయ వ్యూహకర్త, క్రికెట్ అడ్మినిస్ట్రేటర్ అయిన శుక్లా బోర్డు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు. భారత క్రికెట్ బోర్డు నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన తర్వాత బీసీసీఐలో ఏ వ్యక్తి కూడా ఏ పదవిలో ఉండకూడదు..బీసీసీఐ ప్రస్తుత ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించారు. ఆయన ప్రారంభ జీవితం విద్యారంగం, జర్నలిజంపై ఉండేది. జర్నలిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన జనసత్తా, రవివార్ వంటి ప్రముఖ పబ్లికేషన్స్ లో పనిచేశారు. పదునైన రాజకీయ విశ్లేషణ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఆయనను రాజకీయాల్లో కెరీర్‌కు సహజంగానే వెళ్లేలా చేశాయి.2000లో రాజీవ్ శుక్లా అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదట్లో అఖిల భారతీయ లోక్ తాంత్రిక్ కాంగ్రెస్‌తో, ఆ తరువాత భారత జాతీయ కాంగ్రెస్‌లోకి వచ్చారు. అనతికాలంలోనే జాతీయ అధికార ప్రతినిధిగా, ఆ తర్వాత రాజ్యసభలో ఎంపీ వరకు ఎదిగారు.రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్ క్రికెట్ సంఘంలో కీలక వ్యక్తి. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత బీసీసీఐ వైపు వచ్చారు. రాజీవ్ శుక్లా 2011లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఛైర్మన్‌గా నియమితులయ్యారు. వివాదాల మధ్య 2013లో ఆయన తాత్కాలికంగా పదవి నుంచి వైదొలిగారు. చివరకు 2015లో మళ్లీ ఆ పదవిలోకి వచ్చారు. 2020లో బీసీసీఐ ఉపాధ్యక్షుడయ్యారు. బిన్నీ స్థానంలో శుక్లా అధ్యక్షుడిగా నియమితులైతే జనరల్ బాడీ, అపెక్స్ కౌన్సిల్ సమావేశాలన్నింటికీ ఆయన అధ్యక్షత వహించాల్సి ఉంటుంది. బీసీసీఐ ఆడిట్ చేసిన వార్షిక ఖాతాలు, ఇతర ఆర్థిక ప్రకటనలపై సంతకం చేయాల్సిన ముగ్గురు వ్యక్తులలో ఆయన ఒకరు అవుతారు.

## నిజాంపేట్‌లో దారుణం

- బ్యాగులో గుర్తు తెలియని మహిళ మృతదేహం

**✍ జయభేరి, హైదరాబాద్ జూన్ 4:**

నిజాంపేట్‌లో దారుణం చోటు చేసుకుంది. విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని.. రెడ్డీస్ ల్యాబ్ గోడ పక్కన ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో ఓ బ్యాగులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. దీన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మహిళ వయస్సు సుమారుగా 25 నుంచి 35 సంవత్సరాలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మహిళ వివరాలు తెలిస్తే.. విచారణ కొంత సులభమయ్యే అవకాశం ఉంది. మహిళను ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసి ఉంటారని పోలీసులు అనుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఉన్న సిసిటివి కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# జోరుగా అక్రమ నిర్మాణాలు..!

- సెల్లార్ తొవ్వుతుంటే గల్లాలు నింపుకుంటున్నారా..!?
- రెసిడెన్షియల్ అనుమతులతో అక్రమ కమర్షియల్ భవన నిర్మాణం
- అక్రమ సెల్లార్.. పర్మిషన్లు నిల్.. అక్రమ నిర్మాణాలు ఫుల్...
- ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులనే సందేహం..!
- దిల్ సుఖ్ నగర్ ట్రాఫిక్ రద్దీ ప్రదేశంలో భారీ అక్రమ నిర్మాణం
- ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులతో భారీ కమర్షియల్ నిర్మాణం
- చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు.. భారీ ముడుపులు తీసుకొని రాతపూర్వకంగా ఫిర్యాదులను తొక్కి పెడుతున్న వైనం
- జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి..




**✍ జయభేరి, హైదరాబాద్ :**

అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్చగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? అడ్డగోలుగా లంచాలు మింగుతూ.. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ అనుకోని ప్రమాదాలకు కారణమవుతూ.. అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న అవినీతి అధికారుల బాగోతాలు పుంకాల పుంకాలుగా ఆధారాలతో సహా వెలుగులోకి తీసుకుని వస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు మాత్రం నామమాత్రంగా కూడా ఉండటంలేదు...ఇక వివరాల్లోకి వెళితే... దిల్ సుఖ్ నగర్, గడ్డి అన్నారం గ్రామం సర్వేనెంబర్ 9, ప్లాట్ నెంబర్ 29, యూనిట్ నెంబర్ 31, 1) ఫైల్ నెంబర్ 011514/GHMC/5672/CHR/2023BP. 2) పర్మిట్ నెంబర్ : 5615/GHMC/CHR/2024BP.

దిల్ సుఖ్ నగర్ విజయవాడ హైవే ప్రధాన రహదారి అనుకొని అక్రమ భారీ కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం ఫైర్ సేఫ్టీ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఎలాంటి సెట్ బాక్స్ లేకుండా.. చుట్టుపక్కల ఖాళీ స్థలం వదలకుండా..రోడ్డువైపు పార్కింగ్ స్థలం కూడా వదలకుండా.. రోడ్డును అనుకోని నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో ఏమన్నా అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు.? అసలు దిల్ సుఖ్ నగర్ అత్యంత రద్దీ ప్రాంతం. ఒకవేళ ఈ నిర్మాణం ప్రారంభించబడితే పూర్తిగా రోడ్డు మూసుకుపోయి.. ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.. ఈ నిర్మాణానికి ఎదురుగా ఎల్బీనగర్ వెళ్లే ప్రధాన బస్టాండ్ కూడా ఉంటుంది. దిల్ సుఖ్ నగర్ ప్రాంతంలో జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ లోకి రావడం గవనార్థం. చార్మినార్ జోన్ అంటే ఇక్కడ



ప్రభుత్వ నిబంధనలు మున్సిపల్ నిబంధనలు ఏమీ వర్తించవు. ఎందుకో ఉన్నతాధికారులకే తెలియదు. రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు వాటికి టాక్స్ లు ఉండవు అసలు టాక్స్ లు కట్టే వారే ఉండరు. అధికారులు మాత్రం ప్రభుత్వానికి వచ్చే పన్నులు తమ జేబులు నింపుకుంటూ కోట్లకు పడగలెత్తి ఏళ్ల తరబడి ఒకటే సీటును అతుక్కొని ఎంజాయ్ చేయడం పరిపాటిగా మారిపోయింది. అసలు నిబంధనలు ఎందుకు ఉన్నాయి? ఈ అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి. మాస్టర్ ప్లాన్ పట్టణ ప్రణాళిక ఫ్యూచర్ సిటీ ప్లానింగ్ సిటీకి విగతం కలిగించే విధంగా రూల్స్ కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి వాటిని ప్రోత్సహిస్తున్న అధికారులు ఉంటే భవిష్యత్తులో భవనాలలో ఉండేవారు అగ్ని ప్రమాదాల్లో చిక్కుకొని బలి కావాల్సిందేనా.? ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమాలు నిర్మాణాలు అడ్డుకొని అక్రమ నిర్మాణదారుడు పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్చగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు..

ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి పదుల సంఖ్యలో స్థానికులు..సామాజిక కార్యకర్తలు రాతపూర్వకంగా ఫిర్యాదులు కింద స్థాయి నుండి జోనల్ కమిషనర్ స్థాయి వరకు ఇచ్చి ఉన్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని నివారించే బాధ్యత ఫీల్డ్ లెవల్ ఆఫీసర్ టిపిఎస్ అధికారి ఉన్నతాధికారికి అప్పగించారని మాకు ఉన్న సమాచారం. ఇదే అదునుగా టిపిఎస్ అధికారి సదరు అక్రమ నిర్మాణాదారులతో చేతులు కలిపి లక్షల్లో ముడుపులు తీసుకుని.. రాతపూర్వకంగా రాసి ఇచ్చిన ఫిర్యాదులను తొక్కిపెట్టి వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారి ఏసిపిని ప్రశ్నిస్తే టిపిఎస్ నోటీసులు ఇచ్చాడు యాక్షన్ తీసుకుంటామని తెలియజేశాడు. కానీ టిపిఎస్ ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. పూర్తిగా అక్రమ నిర్మాణదారునికి సపోర్ట్ చేస్తూ ఉన్నదా అధికారుల కళ్ళల్లో మట్టి కొట్టి మభ్యపెట్టి తెరచాటున అవినీతికి పాల్పడుతున్నాడని ఈ అక్రమ కట్టడంపై ఉన్నత స్థాయి అధికారులు ఇన్విస్టిగేషన్ చేస్తే బహిర్గతం అవుతుంది.

అసలు అక్రమ పద్ధతిలో కమర్షియల్ స్థలంలో రెసిడెన్షియల్ నిర్మాణం అనుమతులు ఇటీవల ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి విట్టల్ ఎలా ఇచ్చాడు. స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# దేశ సమైక్యత మతసామరస్యాన్ని కాపాడండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు.

**✍ జయభేరి, పరవాడ:**




పరవాడ మండలంలో గొల్ల గుంట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ, భారతదేశ సమైక్యత వర్ధిల్లాలని, మతతత్వం నశించాలని, మతసామరస్యాన్ని కాపాడాలని, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని, యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించాలని, భారతదేశ సార్వభౌమధికారాలను కాపాడాలని నినదీస్తూ ర్యాలీ జరిపారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పెహల్గాం దాడి అనంతరం, మన దేశ సైనికులు ఎంతో ధైర్య సాహసాలతో, పాక్ ఆక్రమిత ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన సైనికులకు సెల్యూట్ చేస్తూ, యావత్ దేశమంతా, అన్ని రాజకీయ పార్టీలు, అన్ని మతాల ప్రజలు, లౌకికవాదులు అండగా నిలిచారని కొనియాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారత్ పాక్ యుద్ధాన్ని ఆపామని చెప్పడం అంటే, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంది అన్నారు. ఘటన అనంతరం, దేశంలో మతతత్వ గొడవలు, రెచ్చగొట్టే కొన్ని శక్తులు విష ప్రచారం చేస్తున్న, కేంద్ర ప్రభుత్వం దానిని అరికట్టే చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. పెహల్ గమ్ లో, టూరిస్టుల పై కాల్పులు జరిపిన, ఉగ్రవాదులు ఇప్పటికైనా చనిపోయారా, లేదా బ్రతికే ఉన్నారా అన్నది ఇప్పటికీ ప్రశ్నగానే మిగిలిందని, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, భద్రతా వైఫల్యం వలనే ఈ ఘటన జరిగిందని దేశమంతా చర్చిస్తుంటే, ఈ సమయంలో మత గొడవలు పెంచడం ప్రభుత్వాలకు తగదని, మతసామరస్యాన్ని కాపాడాలని, దేశ సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యానారాయణ, షకీలా, మునిసా, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాన్యమైన విత్తనాలు

**✍ జయభేరి, ఇబ్రహీంపట్నం :**

యాచారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మోడల్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం యాచారం రైతు వేదికలో రైతులకు నాన్యమైన విత్తనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ Dr గోపి, కమిషన్ సభ్యులు భవాని రెడ్డి, కేవి ఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహా రావు, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డి, డివిజన్ వ్యవసాయ అధికారి సుజాత, ఎమ్మార్వో అయ్యప్ప, ఎంపీడీఓ శైలజ, యాచారం మండల రైతులు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**✍ జయభేరి, ఎల్బీనగర్ :**

GHMC కౌన్సిల్ సమావేశం సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలసి కౌనిల్ సమావేశంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై మీడియా మాట్లాడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ.. Telangana Rising No. 1 అన్ని ప్రకటలను చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ విశ్వనాగరంలో మాత్రం ఒక స్ట్రీట్ ఇవ్వలేని పరిస్థితిలో ఉందని. నగర శివారు ప్రాంతంలో ఉన్నటువంటి హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్, BN రెడ్డి డివిజన్లో కనీసం మౌలిక వసతులు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని, శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం GHMC మేయర్ కి, కమీషనర్ కి ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందనలేదని. ప్రతి ఏటా ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి అత్యధిక టాక్సలు జిహెచ్ఎంసికి వెళ్తున్నప్పటికీ అభివృద్ధి మాత్రం MIM ఓల్డ్ సిటీ ప్రాంతలో నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. GHMC పరిధిలో సరిపడ పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో నగరంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నానని. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు సరైన సిసి రోడ్ల సదుపాయం, భూగర్భ డ్రైనేజ్ మరియు వరద నిట్టి కాలువల సదుపాయం లేకపోవడం లో ప్రజలు అవస్థలు పడుతున్నానని. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచి అయినా ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన నిర్వహించాలని వారు తెలిపారు.

## గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి

- హయత్ నగర్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్




**✍ జయభేరి, హయత్ నగర్ :**

గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని హయత్ నగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నేడు హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (CI) నాగరాజ్ గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ మాట్లాడుతూ.. బక్రీద్ పండగ సందర్భంగా ఎక్కడ కూడా గోవధ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, హయత్ నగర్ డివిజన్ నగర్ నగర శివారులో ఉండడం, ORR సమీపంలో ఉన్నందువల్ల గతంలో అక్రమంగా తరలిస్తున్న చాలా గోవులను పట్టుకొని పోలీస్ శాఖ వారికి అప్పగించడం జరిగిందని, నగరంలో ప్రవేశించడానికి ప్రముఖ మార్గం కావడంతో డివిజన్ శివారులో ప్రత్యేకమైన చెక్ పోస్టు ఏర్పాటు చేసి గోవుల తరలింపును అడ్డుకొని, ఎక్కడ కూడా గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని CI కీ వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, వస్పరి వెంకటేష్, పిట్టల మహేష్, నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభం



**✍ జయభేరి, ఉప్పల్ :**

ప్రముఖ ఆభరణాల రిటైల్ విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన సరికొత్త షోరూమ్ను ఎ.ఎస్. రావు నగర్లో ఏర్పాటు చేసింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి, కార్పొరేటర్ శ్రీమతి శిరీష రెడ్డి తో కలిసి ఈ షోరూంను ప్రారంభించారు. నగరానికి చెందిన ప్రముఖులు, వినియోగదారులు, మలబార్ యాజమాన్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎ.ఎస్. రావు నగర్ ప్రజలకు మా అత్యద్భుతమైన ఆభరణాల సేకరణలు, ప్రపంచస్థాయి షాపింగ్ అనుభూతిని అందించడానికి మేమెంతో సంతోషిస్తున్నామని మలబార్ గ్రూప్ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎ.ఎస్. రావు నగర్ షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ కస్టమర్లకు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లను ప్రకటించింది



## ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీటీకి ఘన సన్మానం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో SBI OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన NVT ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దేవరకొండ వాసి రాష్ట్ర అధ్యక్షులుగా ఎదగడం ఎంతో గర్వకారణం అని, వారి సేవలు బ్యాంకు ఉద్యోగులకు కష్టమర్లకు ఎనలేనివని కొనియాడారు. అదే నూతన ఉత్సాహంతో ప్రజలకు ఇంకా చేరువై తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, ఎండి అబ్దుల్ కలాం, ఎండి ఖాదర్ బాబా, గందూరి లక్ష్మణ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## బక్రీద్ కోసం ఏర్పాట్లు పూర్తి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లో ప్రధానంగా ఈద్గాహ్ వద్ద జరగబోయే Eid ul Zuha ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు ఉదయం 9 గంటలకు నమాజ్ ఉంటుందన్నారు. త్రాగునీరు, నీరు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయని, వృద్ధులు వికలాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈద్గాహ్ వద్ద పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో తమతమ వాహనాలను పార్క్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని తెలిపారు, నమాజ్ కు వచ్చే వారు తమ వెంట జానిమాజ్ తీసుకోరావాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది. ఈద్గాహ్ వద్ద నమాజ్ అందనివారికి 9 : 30 గంటలకు నగరంలోని జామియా మస్జిద్ లో ఏర్పాట్లు చేశామన్నారు.. ఒకవేళ పండుగ రోజు వర్షం కురిస్తే నగరంలోని ప్రధాన మస్జీదులైన మక్కా మస్జిద్, జామియా మస్జిద్, అఖ్సా మస్జిద్, ఖుతుబ్ షాహీ మస్జిద్ లలో 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇలియాస్ పటేల్, యమ్ ఏ అబ్దుల్ ఖదీర్, సయ్యద్ దస్తగిర్, మహ్మద్ షబ్బీర్, ఎస్ కె బురానొద్దీన్, మహ్మద్ ముజీబ్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ జాఫర్, మహ్మద్ షకీల్, సయ్యద్ అజీజ్, యండి సలీమ్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ షఫీఉల్లా, యండి ఖాజా, ఎస్ కె ఇల్యాస్ బాబా, హమీద్, ఎస్ కె మంజూర్, అజ్మత్, ఇస్మాయిల్, బారి, షేహభాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్దేవర పల్లి లో ప్రారంభమైన పూజలు



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలం తెల్దేవర పల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి, శివాలయం ప్రారంభోత్సవం పూజలో పాల్గొన్న లక్ష్మణ్ నాయక్ దంపతులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి ఎన్ఎమ్ఆర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎన్నిక



**జయభేరి, సిద్దిపేట, జూన్ 04 :**

గడ్డిపోతారం మున్సిపాలిటీ కమిటీ ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ఇన్చార్జిగా సంగు సరితను ముదిరాజును నియమించారు. ఈ సందర్భంగా సంగు సరిత మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించినందుకు నీల మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. నీలం మధు చేస్తున్న కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు ఆయా మాధ్యమాల ద్వారా చేరవేస్తున్నాననీ తెలిపారు.

## ఎపి రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 4 :**

ప్రజాతీర్పుతో ఉన్మాద పాలనపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నాలుగేళ్లలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. జూన్ 4 ఎపి రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని, నాటి విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలుపుతున్నానని, కూటమి విజయానికి నాంది పలికిన టిడిపి, జన సేన, బిజెపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు బాబు నమస్కారాలు తెలిపారు. ఈ సందర్భంగా బాబు మీడియాతో మాట్లాడారు.ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు ఇది అని కొనియాడారు. సైకో పాలనకు అంతం పలికారని, ఎపి దశదిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పునకు, ఎపి పునర్నిర్మాణ బాధ్యతగా భావించి రోజూ పని చేస్తున్నామని, ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలన గాడిలో పెట్టామని, సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పట్టాలెక్కించామని, ఎపి దశ దిశను మార్చేందుకు ప్రజలిచ్చిన తీర్పుకు ఇవాళ్టితో ఏడాది పూర్తి అవుతోందని, వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి చదువుల్లో అంతరాలు పోవాలి

- పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు & మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**జయభేరి, బెల్లంపల్లి :**




ప్రభుత్వ బడులు నిలబడాలి చదువుల్లో అంతరాలు పోవాలి అని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు & మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార జాతా రెండో విడతలో భాగంగా మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో ఈరోజు జాతా నిర్వహించారు . వారికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)మంచిర్యాల జిల్లా కమిటీ స్వాగతం పలికింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.అంతరాలు లేని చదువులకై అందరం మాట్లాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చదువుల్లో మార్పు రావాలి. ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే కళాశాలలో, ఒకే యునివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర స్పందన వేదిక పనిచేస్తుందనీ అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులు/కళాశాలలు/యునివర్సిటీలు బడుగుల పిల్లల కొరకే అన్న చందంగా మారింది. చదువును ఎంత పెట్టి కొనగలిగే వారికి, అంత ఫీజుతో ప్రైవేటు రంగములో బడులు/కళాశాలలు/యునివర్సిటీలు వచ్చాయి. ఎంత డబ్బు ఫీజుగా చెల్లించగలిగితే అంత గొప్ప చదువులు లభిస్తాయనే ప్రైవేటు విద్యాసంస్థల ప్రచారము, తల్లిదండ్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అధికాదాయ వర్గాలకు ఈ విధానము తమ ఆర్థిక హెూదాను (దర్జాను) చూపించుకోవడానికి బాగా ఉపకరిస్తుంది. మధ్యతరగతి తల్లిదండ్రులకు ప్రాణసంకటంగా మారి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చలేక, ప్రైవేటు ఫీజులతో అప్పులపాలవుతున్నారు. దిగువ తరగతి తల్లిదండ్రులు ప్రైవేటు దిక్కు చూడలేక, 77 ఏండ్ల స్వతంత్ర భారతములో మా బ్రతుకులు ఇంతేనని ప్రభుత్వబడులలో / కళాశాలల్లో యునివర్సిటీలలో తమ పిల్లలను చేర్పిస్తున్నారు. భారత రాజ్యాంగము అమల్లోకి వచ్చి 75 ఏండ్లు దాటింది. "భారత ప్రజలమైన మేము ఈ రాజ్యాంగము ద్వారా పాలన చేసుకొని భారత సమాజములో గల ఆర్థిక, సామాజిక అంతరాలను క్రమంగా తగ్గించుకుంటామని 1950 జనవరి 26న అనుకున్నాము." ఆచరణలో చూస్తే సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గకపోగా, ఈ అంతరాలను సుస్థిరం చేయడానికి తోడ్పడే విధంగా చదువుల్లోనే అంతరాలు సృష్టించగలిగిన ఘనత స్వాతంత్ర్య భారతంలో సాధించగలిగాము. ఎందుకిలా జరిగింది? చదువులపట్ల ప్రజలకున్న నిర్లిప్తత. ప్రజాసమూహాలను చైతన్యపరిచే నోరున్నవారు తమ పిల్లలను ఏదో రకంగా ప్రైవేటులో చదివించుకోవటం, ప్రభుత్వ బడి/కళాశాల/ యునివర్సిటి బాగు కొరకు మాట్లాడకపోవటం, కార్యాచరణ చేయకపోవటం వల్లనే ఈ స్థితికి చేరింది.

2023 డిసెంబర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వము ఏర్పడిన తర్వాత, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారే విద్యాశాఖను నిర్వహిస్తున్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీ ఆకునూరి మురళి గారు చైర్మన్ గా, ఇంకనూ ముగ్గురు సభ్యులతో "తెలంగాణ విద్యా కమిషన్" నియమించారు. ఈ కమిషన్ ఫిబ్రవరి 2025లో పాఠశాల విద్యలో తీసుకురావలసిన మార్పుల గురించి 21 పేజీల రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు.తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు వెలుగులో ఈ క్రింది చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

1. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలల్ని "రీఆర్గనైజ్" చేయాలి. ఇతర ఆవాసాల నుండి బడికి రావలసిన విద్యార్థుల కొరకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి.
2. గ్రేటర్ హైదరాబాదు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాలలో మరియు ఖమ్మం, మహబూబ్నగర్, నల్లగొండ వంటి పట్టణాలలో ప్రభుత్వం కొత్త బడులు ఏర్పాటు చేయాలి.
3. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలి. తరగతికొక గది, తరగతికొక ఉపాధ్యాయుడు మరియు ప్రధానోపాధ్యాయులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలి.
4. కేంద్ర ప్రభుత్వము కేంద్ర బడ్జెట్లో విద్యకు 10% కేటాయించాలి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల ఏర్పాటుకు కేంద్రం 5000 కోట్లు ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలి.
5. ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వము స్వాధీనము చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలుగా నిర్వహించాలి.
6. క్రమంగా అంతరాలు లేని బడులను అభివృద్ధి చేసి, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితులు కల్పించాలి.

అంతరాలు లేని చదువులకై అందరూ మాట్లాడాలని, కార్యాచరణలోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేవీ మంగా, ఏ నాగమణి, ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రపాణి మండల బాధ్యులు రమేష్, సుధాకర్, శివానంద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి.. చలో పల్లెటూరు

**జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ లో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గారు, మట్కాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నారు. జూన్ 13 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. రైతులు తమ సమస్యలను సంబంధిత ఫారాల ద్వారా అధికారులకు తెలియజేయవచ్చు గ్రామస్తులు ఊరు దాటక్కర్లేదు. కాలు కదపక్కర్లేదు. రెవెన్యూ అధికారులే మీ గడప దగ్గరకు వస్తారు.

భూ భారతితో మీ భూ సమస్యలను పరిష్కరిస్తారు. అవును.. ఇవాల్టి నుంచి చలో పల్లెటూరు అంటోంది తెలంగాణ రెవెన్యూ డిపార్ట్మెంట్. ప్రజల దగ్గరకే రెవెన్యూ అధికారులు వెళ్లి, భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకుంటారు. మంగళవారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. అంతకుముందున్న ధరణి స్థానంలో భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. ఇక ఇవాల్టి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళ్తుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులుఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. ఇక దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు. గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తారు రెవెన్యూ అధికారులు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా ఉమ్మడి గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు నాగరాజు, వెంకటేష్, రేసు లక్ష్మ రెడ్డి, నాయకులు శేఖర్, రాజి రెడ్డి, రాం రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, లింగం, మహేష్, సుధాకర్, నాగులు, యాదగిరి, స్వామి, వెంకట్, వినోద్, నర్సింహా, ఆంజనేయులు, డిప్యుటీ MRO, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 4 :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కొండాపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి

- ఇద్దరిపై పోక్సో కేసు నమోదు



**జయభేరి, సైదాబాద్ :**

అన్నా, అంకుల్ అని తమను ఆప్యాయంగా పిలిచే బాలికపై ఇద్దరు అమానుషంగా వ్యవహరించారు. వేర్వేరు సందర్భాలలో ఆ బాలిక నిస్సహాయతను అవకాశంగా తీసుకొని ఇద్దరు లైంగిక దాడికి ఒడిగట్టారు. దళిత మైనర్ బాలికపై దాష్టీకానికి పాల్పడిన ఇద్దరిపై సైదాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే బాలిక (16) ఇటీవల పదవ తరగతి పూర్తి చేసింది. తనను ఆటోలో స్కూల్కు తీసుకెళ్లే వ్యక్తిని బాలిక అంకుల్ అని పిలిచేది. అదే వ్యక్తి మాయమాటలతో బాలికను లోబరుచుకొని తన నివాసం లో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. మరో సందర్భంలో బాలిక నివాసానికి సమీపంలో ఉండే ఓ యువకుడు టీవీ చూడటానికి తమ ఇంటికి వచ్చిన బాలికను లోబర్చుకుని లైంగిక దాడి చేశాడు. కొద్ది రోజులకు బాలిక ఈ విషయాన్ని తండ్రి, ఇతర బంధువులకు తెలియజేయడంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను భరోసా కేంద్రానికి తరలించిన పోలీసులు.. నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం జైలు కు రిమైండ్ కి తరలించారు...

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మండల వైకాపా నాయుకులు


**జయభేరి, పరవాడ:**




పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో పరవాడ మండల వైసీపీ నాయుకులు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,చేసిన మోసాలను తెలుపుతూ బుధవారం రాంపురం కార్యాలయం నుండి పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వరకు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ ఆనంద్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. మాజీ సీఎం జగన్ కన్నా మంచి పరిపాలన చేస్తామని నమ్మించి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వంకి వ్యతిరేకంగా వెన్నుపోటు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయటానికి నాది బాధ్యత అని చెప్పి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చారని ఆ బాండ్ పేపర్లు ఏమి చేయాలి ఎక్కడ పెట్టుకోవాలి అని ప్రజలు నిలదీస్తున్నారని. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రజలు ప్రశ్నస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా CEC సభ్యుడు పైలా శ్రీనివాస్ రావు,జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు, వైకాపా సీనియర్ నాయుకుడు చుక్కా రాము నాయుడు,వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు ,బుస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు,వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు,గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లె అమ్మలు ( గోపి), భర్ణికం సర్పంచ్ పెద్దిశెట్టి పూజ శేఖర్,కన్నూరు ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీను, పెద్దముసిడివాడ నాయుకులు పల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశం కల్పించాలి

✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 4 :



మండలంలో యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జూన్ 6న మండలంలో ముఖ్యమంత్రి బహిరంగ సభకు స్వాగతిస్తున్నట్లు, గత ప్రభుత్వంలో తుర్కపల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 72 లో 134 ఎకరాల ఇండస్ట్రియల్ కారిడాన్ను భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, అట్టి పనులను పూర్తి చేసి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని అన్నారు. చిన్న లక్ష్మాపురం వద్ద 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అక్కడ కూడా కాలుష్య రహిత కంపెనీలకు కేటాయించి మండలానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రధాన రోడ్డుపై నిర్మించాలని అన్నారు. రైతులందరికీ సకాలంలో రైతు బంధు అందజేయాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. గ్రామానికి 50 లక్షల చొప్పున మండలానికి, నియోజకవర్గానికి, జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ పనులను మొదలు పెట్టినందుకు సంతోషిస్తున్నట్లు భూ నిర్వాసితులకు నాణ్యమైన పారితోష్కాన్ని ఇవ్వాలని, ఉపాధి కోల్పోతున్న వారికి ఉపాధి కల్పించాలని, పెండ్లి కానీ ఆడపిల్లలకు ప్రత్యేక ప్యాకేజీ నివ్వాలని కోరుతున్నట్లు అన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ద్వారా ఇస్తున్న సాగునీరు అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ముఖ్యమంత్రి వాసాలమర్రి దత్తత తీసుకొని 159 జీవో ప్రకారం 58 కోట్లను మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పలుగుల నవీన్ కుమార్ ,మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు ఏషా బోయిన రాజయ్య, బద్దు నాయక్, రాజేష్‌నాయక్, భాస్కర్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, గడ్డమీది యాదగిరి, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలి

✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 4 :

పంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, డాక్టర్ రమ్యశ్రీ లు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం తిరుమలాపురం ,ములకలపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా తమ క్షేత్రంలో పచ్చి రొట్టె పెంపకమును వివరిస్తూ జీలుగా, జనుము,పెసర మినుములు చల్లుకోవాలని అన్నారు. తర్వాత 45 రోజులకు సాగు పెట్టి పొలంలో బాగా కలియదుండడం వలన చాలా మురిగి భూమికి పోషకాలు లభిస్తాయని అన్నారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అవిలబించాలని అలా చేయడం వలన భూసారం పెరిగి చీడపీడలు ఉధృతి తగ్గుతుందన్నారు. నీటి యజమాన్య పద్ధతులు రసాయనిక ఎరువులు వాడటం గురించి వివరించారు. యూరియాలో డి ఏ పి వాడకాన్ని తగ్గించాలని, పెట్టుబడి ఖర్చు తగ్గించాలని అన్నారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని కల్తీ విత్తనాల నుండి బయటపడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, శాస్త్రవేత్తలు అరుణకుమారి, అనిలా కుమారి, ప్రణతి, రాజ్ గురు, ఏఈవోలు దివ్య, జెస్సి, తిరుమలరావు ,పిఎసిఎస్ డైరెక్టర్ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, రైతులు పాల్గొన్నారు.



# బాచుపల్లి.. పూర్తయ్యేది ఎప్పుడూ...

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 4:

మియాపూర్ నుండి బొల్లారం వరకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించడానికి హైదరాబాద్‌లోని బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతూ ఉంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఉన్నాయి. పరిపాలనాపరమైన అడ్డంకులు, యుటిలిటీ బదిలీ, నిధుల కొరత కారణంగా నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న బాచుపల్లి ప్రాంతంలో కనెక్టివిటీని పెంచడానికి ప్రారంభించబడిన ఈ ప్రాజెక్ట్ పూర్తవ్వడానికి చాలా సమయమే తీసుకునేలా ఉంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతోందని, ఆఫీసులకు వెళ్లాలన్నా, రావాలన్నా చాలా సమయం తీసుకుంటూ ఉందని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ భరించలేని విధంగా మారిపోయిందని, ఫ్లైఓవర్ పూర్తవ్వడం కోసం సంవత్సరాలుగా వేచి ఉన్నామని నిజాంపేట నివాసితులు చెబుతున్నారు. ఫ్లై ఓవర్ పని నిర్మాణం చాలా నెమ్మదిగా సాగుతూ ఉందని, ఎప్పటికీ అంతం కానిదిగా అనిపిస్తుందని స్థానిక మెకానిక్ శివ అన్నారు. ఎన్నికల కారణంగా కూడా నిర్మాణం ఆలస్యమైందని, ఇకనైనా వేగంగా పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీ ఉద్యోగి విష్ణు చెప్పారు. బాచుపల్లి, మల్లంపేట, నిజాంపేట ప్రాంతాల ప్రయాణికులు రద్దీ సమయాల్లో ప్రయాణ సమయం చాలా ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇరుకైన మళ్లింపులు, కొన్నిసార్లు వాహనాలు బ్రేక్‌డౌన్ అవ్వడం సమస్యను మరింత తీవ్రం చేస్తుంటాయి. నిర్మాణ స్థలంలోని చాలా చోట్ల సరైన బారికేడ్లు, సూచికలు లేవని తెలుస్తోంది. ఇక జాప్యానికి ప్రధాన కారణం భూసేకరణ అని కూడా స్థానికులు చెప్పారు. అందుకోసమే రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టిందని, అలైన్‌మెంట్‌లోని అనేక ఆస్తులకు క్లియరెన్స్ అవసరం ఉండడంతో సుదీర్ఘమైన చట్టపరమైన ఫార్మాలిటీలు నిర్మాణ సమయాన్ని పొడిగించాయి. నీటి పైపులైన్ల పనులకు కూడా మరో మూడు నెలలు సమయం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కారణంగా విద్యుత్ స్తంభాల తరలింపు మరింత వాయిదా పడింది. ఈ దశలో విద్యుత్తు అంతరాయం ఎన్నికల కార్యకలాపాలకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఎన్నికల సీజన్ లో విద్యుత్ మౌలిక సదుపాయాలను పట్టించుకోకపోవడంతో పనులు మరింత ఆలస్యమయ్యాయి. ఇలా ఎన్నో కారణాల వలన బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తవ్వడం ఆలస్యమవుతూనే వస్తోంది.

# రాత్రికి రాత్రే దుకాణాలు కూల్చివేసారు

✍ జయభేరి, మల్కాజిగిరి:

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధి లోని మిర్జాల్ గూడా రోడ్ పై ఉన్న వాణిజ్య సముదాయాలను నిన్న రాత్రి షాప్ యజమానులకు ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేసి షాప్ లో ఉన్న నగదు, వస్తువులను అపహరించారని షాప్ యజమానులు నిరసన వ్యక్తం చేసారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా ప్లాట్ యజమానులు తమ షాప్ లను ధ్వంసం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్లాట్ యజమాని, షాప్ యజమానులు మధ్య కోర్ట్ లో వివాదం నడుస్తున్నపడికి కొందరు రాజకీయ నాయకులు అండతో, జిహెచ్ఎంసి అధికారులకు లంచం ఇచ్చి తమని బలవంతంగా ఖాళీ చేపించే ప్రయత్నం చేస్తున్నారని వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# సూట్ కేసులో మహిళ మృతదేహం

✍ జయభేరి, కుత్బుల్లాపూర్:

బాచుపల్లి పియస్ పరిదిలోని డా..రెడ్డీస్ ల్యాబ్ వద్ద దారుణం జరిగింది. బాచుపల్లి లోని డా.రెడ్డీస్ ల్యాబ్ గోడపక్కన గల నిర్మానుష్య ప్రాంతంలో ఒక సూట్ కేసునుంచి ఘోర దుర్వాసనను వచ్చింది. స్థానికుల సమాచారంతో బ్యాగ్ ను ఓపెన్ చేసి బాచుపల్లి పోలీసులు కంగు తిన్నారు. బ్యాగ్ లో కుళ్లిన గుర్తు తెలియని ఆడమృతదేహం(25) (మెరున్ కలర్ డ్రెస్) లో లభ్యం అయింది.

# సీఎం సభ స్థలిని పరిశీలించిన రాచకొండ సిపి

✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 4 :



తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ ఆరవ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని బుధవారం రాచకొండ సి పి సుధీర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా షెడ్ల నిర్మాణము, హెలిప్యాడ్ నిర్మాణము ,పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బందోబస్తుకు 1500 మంది పోలీసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .సభను ప్రశాంతంగా నిర్వహించుకుంటకు పోలీస్ తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి అక్షన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, పోలీసు అధికారులు రాహుల్ రెడ్డి ,చేబ్రోయి లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, వినోద్ కుమార్ ,ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ, ఎస్సై తక్యుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, పోలీసులు పాల్గొన్నారు.



## స్థభాసలిని పరిశీలించిన అధికారులు

ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని జిల్లా అధికారులు పరిశీలించారు. పరిశీలించిన వారిలో జెడ్పి సీఈవో శోభారాణి, డిపిఓ సునంద, ఇరిగేషన్ శాఖ అధికారులు, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

# గ్రేటర్ రేషన్ కార్డుల దందా

✍ జయభేరి, హైదరాబాద్, జూన్4:



రేషన్ కార్డుల కోసం ఇప్పుడు ప్రజలు మీ సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఇదే అదునుగా భావించిన పౌరసరఫరాల అధికారులు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో 30 శాతం కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తున్నారంటూ పలువురు రాష్ట్ర మంత్రులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మేమేం తక్కువ తిన్నామా అంటూ కొందరు అధికారులు సైతం వారిని ఆదర్శంగా తీసుకొని అవినీతి దందాకు తెరలేపారు. ప్రతి రోజూ అందినకాడికి దండుకుంటున్నారు. రెండు మూడు రోజుల్లోనే కొత్త రేషన్ కార్డులు ఇప్పిస్తామని కొందరు సివిల్ సప్లై ఉద్యోగులతో పాటు పలువురు దళారులు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారనే అరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా కావాల్సింది ప్రధానంగా రేషన్ కార్డు. ప్రతి పేద, నిరు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు అనేది అవసరం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలనే ఉద్దేశంతో మీసేవ సెంటర్ల ఆన్‌లైన్ చేసుకొని పౌరసరఫరాల కార్యాలయాల్లో వాటిని వెరిఫికేషన్ చేసి వెంటనే కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం చెబుతుంటే దీనికి భిన్నంగా పౌరసరఫరాల అధికారులు వ్యవహరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం గత ఏడాది నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. వాటి విచారణను మాత్రం పౌరసరఫరాల అధికారులు జీహెచ్ఎంసీకి అప్పగించించారు. కొత్తగా కార్డు కావాలనుకునే వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవసరం లేదంటూ అప్పట్లో అధికారులు ప్రకటించారు. అయితే రెండు శాఖల అధికారుల సమన్వయ లోపంతో తీరా ప్రజా పాలన దరఖాస్తులను పక్కన పెట్టి జీహెచ్ఎంసీ అధికారులు చేతులెత్తేశారు. దీంతో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కూడా తాజాగా మరో సారి మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాలతో పాటు కొత్తగా రేషన్ కార్డు కావాలనుకునే వారు, కార్డులో మార్పులు చేర్పులు చేసుకునే వారు మీ సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. అయితే వీరిది అవసరం.. ఇదే మనకు అవకాశంగా భావించిన కొంత మంది పౌరసరఫరాల అధికారులు కొందరు దళారుల అండతో అక్రమంగా డబ్బుల వసూళ్లకు పాల్పడుతూ భారీ అవినీతికి తెరలేపారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.కొత్త రేషన్ కార్డుల మంజూరులో ఏరియా సివిల్ సప్లై ఇన్స్పెక్లర్లు కీలకంగా మారారు. దీంతో అంబర్ పేట సర్కిల్ పరిధిలోని అంబర్ పేట డివిజన్ పరిధిలోకి వచ్చే 2...3 ఇంటి నంబర్లకు సంబంధించిన విచారణ అధికారిగా విధులు నిర్వహిస్తోన్న ఓ సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారి కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇంటి వెళ్లి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అసలైన అర్హులను గుర్తించి వారికి కొత్త రేషకార్డులను మంజూరు చేయాల్సి ఉంటుంది... కానీ అతను అంబర్ పేట పటేల్ నగర్ హనుమాండ్ల గుడి వద్ద ఓ వారం రోజుల పాటు క్యాంపు ఏర్పాటు చేసుకొని తూతూ మంత్రంగా విచారణ చేపట్టి వదిలేశాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి విచారణ పేరుతో వెళ్లి ఏదో కారణం చూపిస్తూ మీకు కార్డు రాదంటూ బయపెడుతున్నారని దీంతో చేసేది ఏమీ లేక రూ.వెయ్యి లంచం ఇచ్చుకోక తప్పడం లేదని పలువురు పేరు తెలపడానికి ఇష్ట పడని అర్హులైన పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంచం ఇచ్చే వారి పట్ల ప్రేమగా ఉంటూ .. నెలలు గడిచినా ఇంకా కొత్త కార్డు రాలేదని అర్హులైన దరఖాస్తు చేసుకున్న సామాన్య ప్రజలు సర్కిల్ కార్యాలయం వద్దకు వెళితే బెదిరింపులకు పాల్పడుతూ సరైన సమాధానం చెప్పకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పాలనలో ఇది కామనే ...అంటూ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఈ అక్రమ దందాలో పలు పార్టీల నాయకులతో పాటు తాడు, బొంగరం, ఊరు పేరు లేని పొట్ట చీల్చితే అక్షరం రాని కొందరు విలేకరులు కూడా దళారులుగా మారి అందిన కాడికి దండుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డు వెంటనే ఇప్పిస్తామంటూ సదరు దళారులు మీ సేవా కేంద్రాల్లో నమోదు చేసిన దరఖాస్తులను లబ్ధిదారుల వద్ద తీసుకుని వారి వద్ద రూ.2వేల వరకు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరు అంబర్ పేట డివిజన్ సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ తో కుమ్మక్కై ఓ ఒప్పందం కుదర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. లబ్ధిదారుల వద్ద తీసుకున్న డబ్బుల్లో రూ.వెయ్యి ఇన్ స్పెక్టర్ కు లంచంగా ఇవ్వడంతో అదే రోజు అనర్హులైనా ఎలాంటి విచారణ చేయకుండా వాటిని క్లియరెన్స్ చేస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. దీంతో వారికి కేవలం రెండు రోజుల్లోనే కొత్త కార్డులు మంజూరు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కొంతమంది నెలలు గడిచినా రేషన్ కార్డు మంజూరు కాకపోవడంతో తమకు కార్డు వస్తుందో ..రాదో అంటూ ఆందోళన చెందుతున్నారు. డబ్బులు తీసుకొని రేషన్ కార్డులు మంజూరు చేసే అధికారుల పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రేషన్ కార్డు లబ్ధిదారులు కోరుతున్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




✍ జయభేరి, తుర్కపల్లి ,జూన్ 4 :

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు .బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకై ప్రచార జాతర తుర్కపల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి ,ఆడిట్ కమిటీ కన్వీనర్ రమణకర్, సభ్యులు సిద్ధులు, జిల్లా నాయకులు దర్శనం వెంకన్న ,రవి, ఉప్పలయ్య, నరేష్, రాజకుమార్, శ్రీమన్నారాయణ, రమేష్, రాములు, ఋషి ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తుటి వెంకటేశం, తలారి మాతయ్య, కట్కూరి వెంకటేష్, పాల్గొన్నారు.

# లేఅవుట్లలో ప్లాట్ల వేలం..

■ ఈ ప్రాంతాల్లోనే, గజం ధర ఎంతంటే..?




✍ జయభేరి, హైదరాబాద్, జూన్4:

హైదరాబాద్ మహానగరం చుట్టూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధి చేసిన లేఅవుట్లలో ప్లాట్ల విక్రయానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ప్లాట్ల విక్రయ ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇమ్మల్‌నర్వ, ప్రతాప్‌సింగారం, తొర్రూరు, లేమూరు ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతుల నుంచి భూములను సేకరించి హెచ్ఎండీఏ లేఅవుట్‌లను అభివృద్ధి చేసింది. ఈ ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించింది. హెచ్ఎండీఏ 6040 నిష్పత్తిలో భూములను అభివృద్ధి చేసి 60 శాతం ప్లాట్లను భూములు ఇచ్చిన రైతులకు కేటాయించింది. మిగిలిన 40 శాతం ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ప్రస్తుతం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమయ్యారు. లేమూరులో 83 ఎకరాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో మొత్తం 497 ప్లాట్లు ఉండగా.. 333 ప్లాట్లు రైతులకు కేటాయించారు. మిగిలిన 164 ప్లాట్లను హెచ్ఎండీఏ విక్రయించనుంది. ప్రతాప్‌సింగారంలో 165 ఎకరాల్లో విస్తరించి ఉన్న లేఅవుట్‌లో మొత్తం 1093 ప్లాట్లు అభివృద్ధి చేశారు. రైతులకు కేటాయించినవి పోగా.. 793 ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. తొర్రూరులో 117 ఎకరాల్లో అతిపెద్ద లేఅవుట్‌గా అభివృద్ధి చేయగా.. ఇందులో 985 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని అమ్ముడుపోగా.. ప్రస్తుతం 493 ప్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్లాట్లకు గజానికి కనీస ధర రూ.2030 వేలపైనే ఉండవచ్చని అంచనా. అత్యధిక ధర కోట్ చేసిన వారికి ప్లాట్లను వేలం ద్వారా విక్రయించనున్నారుప్రస్తుతం స్థిరాస్తి రంగంలో కొంత స్తబ్దత నెలకొన్నప్పటికీ.. హైదరాబాద్ మార్కెట్‌కు పెద్దగా ఇబ్బంది ఉండదని రియల్ ఎస్టేట్ నిపుణులు, అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ప్లాట్లకు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్లాట్ల విక్రయం ద్వారా వచ్చే నిధులను నగర అభివృద్ధి పనులకు మళ్లించాలని హెచ్ఎండీఏ యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వేలం ప్రక్రియ ప్రారంభమవుతుంది.



# ఢీ రీరిలీజ్‌కు సిద్ధం

మంచు విష్ణు కెరీర్‌లోనే బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన 'ఢీ' చిత్రం ఈ నెల 6న రీరిలీజ్‌కు సిద్ధమవుతున్నది. శ్రీనువైట్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా నాన్‌స్టాప్ కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించింది. శ్రీహరి, బ్రహ్మానందం, సునీల్ పాత్రలు పండించిన హాస్యం గుర్తుండిపోయింది. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న తరుణంలో 'ఢీ' చిత్రాన్ని మరలా ప్రేక్షకులు ముందుకుతీసుకొస్తున్నామని చిత్రబృందం పేర్కొంది. మరోవైపు మంచు విష్ణు నటించిన తాజా భక్తిరస చిత్రం 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# తుదిపోరులో గ్యాంగ్‌స్టర్



అగ్ర హీరో పవన్‌కల్యాణ్ రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. సాధ్యమైనంత తొందరలో తన సినిమాలను పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారు. కొద్దిరోజుల క్రితమే ఆయన 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. హైదరాబాద్‌లో కీలక ఘట్టాల చిత్రీకరణ జరుగుతున్నది. ఇటీవలే భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కించారని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం నేటి నుంచి విజయవాడలో తుదిషెడ్యూల్‌ను మొదలుపెట్టబోతున్నారని తెలిసింది. ఈ నెల 16 వరకు జరిగే ఈ షెడ్యూల్‌తో ప్యాచ్‌వర్క్ మినహా చిత్రీకరణ మొత్తం పూర్తవుతుందని అంటున్నారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ప్రియాంక మోహన్ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



# నాతో అసభ్యకరంగా ప్రవర్తించాడు!

సినిమా ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఇప్పటికే చాలా సార్లు వార్తలు వచ్చాయి. కొంతమంది నటీమణు తాము ఎదుర్కొన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి మీడియా ముందు తెలిపారు. కొంతమంది అవకాశాల కోసం లోబ ర్చుకుంటారు అని చెప్పి షాక్ ఇచ్చారు. అవకాశాలు ఇప్పిస్తామని చాలా మంది మోసం చేస్తూ ఉంటారు. అలాగే కొంతమంది లైంగికంగా వేధిస్తూ ఉంటారు. ఇప్పటికే చాలా మంది ఇండస్ట్రీలో ఎదురైనా చేదు అనుభవాల గురించి బయట పెట్టారు. తాజాగా ఓ ఇన్ స్టా మోడల్ టాలీవుడ్ డైరెక్టర్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. ఓ దర్శకుడు తనకు సినిమా ఆఫర్ ఇచ్చాడని.. కానీ ఆతర్వాత తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో చాలా మంది ముద్దుగుమ్మలు తమ రీల్స్, వీడియోలతో పాపులర్ అవుతూ ఉంటారు. వారిలో మౌనీషా చౌదరి ఒకరు. ఈ అమ్మడు వచ్చిరాని తెలుగులో మాట్లాడుతూ పాపులర్ అయ్యింది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీకి ఇప్పుడు సినిమా ఆఫర్స్ వస్తున్నాయి. ఈ క్రమంలోనే తనకు ఓ టాలీవుడ్ డైరెక్టర్ ఆఫర్ ఇచ్చాడని తెలిపింది. అలాగే తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియా బ్యూటీ మౌనీషా చౌదరి టాలీవుడ్‌లోని ఓ స్టార్ డైరెక్టర్‌పై సంచలన ఆరోపణలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. టాలీవుడ్ డైరెక్టర్ తనకు సినిమా ఆఫర్ ఇచ్చి, అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపించింది. తన తొడల సైజ్ గురించి అడిగాడని చెప్పుకొచ్చింది. ఆమె ఆ సమయంలో ఆ ఆఫర్‌ను తిరస్కరించినప్పటికీ, ఆ డైరెక్టర్ ఇప్పుడు పెద్ద స్టార్స్‌తో పెద్ద సినిమాలు తీస్తున్నాడని చెప్పింది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి, కాస్టింగ్ కౌచ్ గురించి మరోసారి చర్చను రేకెత్తించాయి. ఆ టాలీవుడ్ డైరెక్టర్ ఎవరో మాత్రం చెప్పలేదు ఆమె..

# ఎల్లోరా శిల్పంలా మెరిసిన మీనాక్షి..

మీ నాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలుగా నటిస్తున్న సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. వెంకటేష్ హీరోగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి క్రేజ్ డబుల్ అయ్యింది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది. తెలుగు తమిళ్ లో అవకాశాలు అందుకుంటుంది ఈ వయ్యారి భామ. ఇటీవలే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇవికాక పలు తమిళ సినిమాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి ఈ బ్యూటీ కొన్నాళ్లు తెలుగు ఇండస్ట్రీలో తన ముద్ర వేస్తుందన్న విషయం మాత్రం వాస్తవం. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి తన గ్లామరస్ ఫొటోలతో కుర్రకారును కట్టిపడేస్తుంది. ఓ వైపు చీరకట్టులో సంప్రదాయంగా మెరుస్తూనే మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో మెరుస్తుంది. తాజాగా ఇలా ఎల్లో కలర్ డ్రస్ లో అదరగొట్టేసింది. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు.



# థియేటర్లలో బ్లాక్ బస్టర్.. ఓటీటీలో సంచలనం..



## జనాలు తెగ చూసేస్తోన్న క్రైమ్ థ్రిల్లర్.. మీరు చూశారా.. ?

క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు ఎప్పుడూ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అందుకే ఈ జానర్ చిత్రాలు చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తుంటారు. దృశ్యం, HIT, మిడ్ నైట్ మర్డర్స్, ఇత్తెఫాక్ వంటి చిత్రాలు ఓటీటీలో టాప్ రేటింగ్ సొంతం చేసుకున్నాయి. ఇక ఈ జానర్ లోనే అడియన్స్ మరింత ఇష్టపడేలా చేసే క్రైమ్ థ్రిల్లర్ మూవీస్ ఎక్కువగానే ఉన్నాయి. ప్రస్తుతం ఓటీటీలో సెన్సేషన్ అవుతున్న ఓ సినిమా గురించి మాట్లాడుకుందాం. థియేటర్లలో భారీ విజయాన్ని అందుకుంది. దాదాపు 2 గంటల 43 నిమిషాలు ఉండే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.230 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. సినిమాలోని మలుపులు ఆద్యంతం మీకు భయాన్ని కలిగిస్తుంటాయి. ఇక క్లైమాక్స్ మాత్రం మీ మనసులను తాకుతుంది. ఈ ఏడాదిలో విడుదలైన చిత్రాల్లో అత్యధిక డిమాండ్ ఉన్న సినిమా ఇదే. ఇంతకీ ఈ చిత్రం ఏంటో తెలుసా.. ? అదే మలయాళీ సూపర్ హిట్ తుడరుమ్.

మలయాళంలో తెరకెక్కించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో మోహన్ లాల్, శోభన ప్రధాన పాత్రలు పోషించగా.. ప్రకాష్ వర్మ, మణియంపిల్ల రాజు, భారతీరాజా కీలక పాత్రల్లో కనిపించారు. ఇక ఈ సినిమా కథ గురించి చెప్పాలంటే.. బెంజమిన్ అలియాస్ బెంజ్ ఒక సాధారణ టాక్సీ డ్రైవర్. అందరితోనూ స్నేహంగా ఉంటాడు. అయితే అతడి కారు అనుకోకుండా ప్రమాదానికి గురవుతుంది. దీంతో తన కారును సర్వీసింగ్ కోసం ఇవ్వగా.. ఒక మెకానిక్ దానిని తప్పుడు తప్పుడు ప్రయోజనాల కోసం ఉపయోగిస్తాడు. ఆ తర్వాత పోలీసులు ఓ కేసు విషయంలో ఆ కారును స్వాధీనం చేసుకుంటారు. తన కారును కాపాడుకోవడానికి బెంజమిన్ ఊహించని పని చేస్తాడు. షాకింగ్ మలుపులు, ఊహించని సీన్లతో ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది ఈ చిత్రం.

ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా.. టాప్ 10లో మూడవ స్థానంలో నిలిచింది. దాదాపు 90 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 234 కోట్లు వసూలు చేసిందని సమాచారం. ఈ మలయాళ భాషా చిత్రానికి తరుణ్ మూర్తి దర్శకత్వం వహించారు. ఇది IMDbలో 7.8 రేటింగ్‌ను పొందింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com